RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 ఆదివారం 11 ఆగస్టు 2024

Digital Edition

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి



మన సాక్షి గొంతుక డిస్క్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రధాని మోదీ నిర్దిష్టంగా హామీ ఇచ్చారని చెప్పారు. దిల్లీలో మందకృష్ణ మీడియాతో మాట్లాడారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకారంలో మోదీ, అమిల్షా పాత్ర ఎంతో ఉంది. ప్రధాని, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి. వర్గీకరణ డిమాండ్ ఉన్న ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలి. వెంటనే అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని మోదీకి విజ్ఞప్తి చేశా. సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ప్రతి జడ్జికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 70 ఏళ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేదు. వర్గీకరణకు మద్దతుగా నిలిచిన ప్రతి నాయకుడికీ కృతజ్ఞతలు చెబుతున్నా. ఎస్సీ వర్గీకరణను దక్షిణాదిలో నలుగురు సీఎంలు వెంటనే స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్వాగతిస్తున్నట్లు చెప్పారుఅని మందకృష్ణ మాదిగ అన్నారు

## ఒకప్పుడు తెలంగాణలో తెలుగుదేశం బలమైన పార్టీ..




మన సాక్షి గొంతుక డెస్క్

ఆంధ్రప్రదేశ్లో జరిగిన ఐదేళ్ల విధ్వంసాన్ని సరి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. హైదరాబాద్లోని ఎన్టీఆర్ భవన్లో జరిగిన తెలంగాణ ముఖ్యనేతల సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, సభ్యత్వాల నమోదుపై చర్చించారు. నాలుగు దశాబ్దాల్లో పార్టీ ఎత్తుపల్లాలు, విజయాలను ప్రస్తావించిన ఆయన అన్నింటినీ తట్టుకొని నిలబడ్డామని గుర్తు చేశారు. చంద్రబాబూ. చాన్నాళ్లయింది.. అందరినీ చూసేందుకు వచ్చా. పార్టీ కోసం కష్టపడ్డ వారికి నేను రావడం ఉత్సాహాన్నిస్తుంది. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని అభిమానులు, కార్యకర్తలు కోరుతున్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో గత ఎన్నికల్లో పోటీ చేయలేదు, అధ్యక్షుడిని నియమించలేదు. ఇక్కడి ప్రజల మనోభావాలను గౌరవిస్తా. పార్టీని ఎలా బలోపేతం చేయాలి, కార్యకర్తలకు ఎలా అందుబాటులో ఉంచాలో ఆలోచిస్తా. త్వరలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని నియమిస్తా. ఒకప్పుడు తెలంగాణలో తెలుగుదేశం బలమైన పార్టీ.. కొన్ని కారణాల వల్ల బలహీనమయ్యాం. సామరస్యంగా మంచి వాతావరణంలో రెండు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా" అని చంద్రబాబు వివరించారు.

## రాష్ట్రాల అవసరాల మేరకు కేంద్రం నిధులు



మన సాక్షి గొంతుక డెస్క్

కాంగ్రెస్ నేతలు కేవలం రాజకీయం కోసమేమాట్లాడుతున్నారు. రాష్ట్రాల అవసరాల మేరకు కేంద్రం నిధులు కేటాయిస్తుందని లోక్ సభ లో బీజేపీ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలు కన్ఫ్యూజన్లో ఉన్నారని సెటైర్లు వేశారు.కొండా విశ్వేశ్వర రెడ్డి శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణకు గత ఆరు నెలల్లో 35వేల కోట్ల రూపాయలు కేంద్రం ఇచ్చింది. రాజకీయాల కోసమే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. ఎంపీల సంఖ్యకు నిధులకు సంబంధం లేదు. రాష్ట్రాల అవసరాల మేరకు కేంద్రం నిధులు కేటాయిస్తుంది. కాంగ్రెస్ నేతలు కన్ఫ్యూజన్లో ఉన్నారు. మా ఐడియాలు కాపీ కొట్టారు అని కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. బడ్జెట్ బాగా లేదని వాళ్ళే అంటున్నారు.. అంటే మీ ఐడియాలు బాగాలేవా.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో 12 లక్షల ముస్లింలు ఉంటారు. వర్ఫ్ బోర్డుకు రూ.10 లక్షల ఎకరాల భూమి ఉంది. వర్ఫ్ బోర్డు భూముల ద్వారా ఇప్పుడు కేవలం 190 కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. వర్ఫ్ బోర్డు ఇష్యూపై జేపీసీ వేశారు. కమిటీలో డీకే అరుణ, ఎంపీ అసద్ ఉన్నారు. వచ్చే సెషన్లో వర్ఫ్ బోర్డ్ బిల్లు ఆమోదం పొందవచ్చు. వక్స్ చట్టం ద్వారా ముస్లింలకు లాభం జరుగుతోంది.జుంటుపల్లి ప్రాజెక్టు గేట్లు ఐదేళ్లుగా పనిచేయడం లేదు. తక్కువ ఖర్చుతో జంటుపల్లి ప్రాజెక్టు గేట్లను ప్రభుత్వం మరమ్మతు చేయించింది. లక్ష కోట్లతో మూసీ ప్రాజెక్టు కట్టడం కంటే ముందు ఎస్టీపీల నిర్మాణం, నిర్వాహణ చేయాలి. మూసీ ప్రాజెక్టు మంచిదే.. కానీ ప్రయార్టీ కాదు. త్వరలో సీఎం రేవంతు కలుస్తాను. జంట జలాశయాలపైన ఇప్పుడు 111 జీవో ఉందా?. 69 జీవో అమలు చేస్తున్నారో తెలియడం లేదు. సీఎం రేవంత్ను కలిసి 111 జీవోపై నివేదిక ఇస్తాను అంటూ కామెంట్స్ చేశారు.

## 70 ఏళ్లు 70 అడుగులు ..!




మన సాక్షి గొంతుక డెస్క్:

గతేడాది రికార్డు సృష్టించిన ఖైరతాబాద్ గణేశుడు.. ఈసారి కూడా తన రికార్డును తానే బ్రేక్ చేసేందుకు సిద్ధమవుతున్నాడు. సప్తముఖ గణేశుడి రూపంలో ఈసారి కొలువుదీరబోతున్నాడు. 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.. 70 అడుగుల ఎత్తులో గణనాథుడు ముస్తాబవుతున్నాడు. ఈసారి కొలువుదీరే గణేశుని ప్రత్యేకతలు ఏంటో ఇప్పుడు చూద్దాం..హైదరాబాద్లో ది ఫేమస్ ఖైరతాబాద్ వినాయకుడి విగ్రహ తయారీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇక్కడి లంబోదరుడికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తుంటారు. అయితే ఖైరతాబాద్ గణేషుడు రికార్డ్లకు కేరాఫ్గా మారాడు. ఈసారి కూడా హైట్లో తన పేరు మీదున్న రికార్డును తానే బ్రేక్ చేసేందుకు సిద్ధమవుతున్నాడు. 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.. 70 అడుగుల ఎత్తులో%ా% ఈ ఏడాది సప్తముఖ గణేశుడిరూపంలో దర్శనమివ్వబోతున్నాడు. పూర్తిగా మట్టితో మహాగణపతి విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. దాదాపు కోటి రూపాయల ఖర్చుతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఖైరతాబాద్ గణేశుడికి ఇరువైపులా.. శివపార్వతులు, శ్రీనివాసుల కల్యాణ మండపం.. ప్రత్యేక ఆకర్షణగా అయోధ్య బాలరాముడి విగ్రహం ఉంటాయి.ఖైరతాబాద్ గణేషుడికి సుమారు ఏడు దశాబ్దాల చరిత్ర ఉంది. 1954లో సింగరి శంకరయ్య అనే స్థానిక భక్తుడు స్థానిక ఆలయంలో ఒక అడుగు ఎత్తున్న గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి సామూహిక పూజలు చేశారు. అలా.. 2014 వరకు ప్రతి ఏటా ఒక్కో అడుగు ఎత్తు పెంచుతూ విగ్రహాన్ని తయారు చేశారు. 2019లో 61 అడుగుల ఎత్తున్న గణపతిని తయారు చేయగా.. భారతదేశంలోనే అత్యంత ఎత్తైన విగ్రహంగా రికార్డులకెక్కింది. దాంతోపాటు.. ప్లాస్టర్ ఆఫ్ ఫారిస్ విగ్రహానికి గుడ్ బై చెప్పి.. మట్టి గణపయ్యకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే.. గతేడాది (2023) పూర్తి మట్టితో 63 అడుగుల అత్యంత ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రపంచ రికార్డ్ నెలకొల్పారు. గత సంవత్సరం కంటే 7 అడుగులు ఎక్కువ ఎత్తుతో కమిటీ నిర్వాహకులు మొత్తం 70 అడుగుల ఎత్తుతో నిర్మిస్తున్నారు.

## వీధి కుక్కల దాడుల నుండి ప్రజలను కాపాడండి



మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

రాష్ట్రంలో వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కరోజే వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో పసికందు మృతదేహాన్ని కుక్కలు పీక్కతినడం, హైదరాబాద్ శివారులోని నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో మరో దివ్యాంగ చిన్నారి మర్మాంగాలపై కుక్కల దాడి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నాలుగేళ్ల చిన్నారి కుక్కల దాడిలో గాయాలపై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి.. వంటి హృదయవిధారక ఘటనలు జరగటాన్ని చూసి కూడా ప్రభుత్వం చలించకపోవడం అమానవీయం.బతికున్న మనుషులను సైతం కుక్కలు చంపి పీక్కుతిన్న సంఘటనలు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. మరోవైపు చిన్నారులపై కుక్కల దాడులు నిత్యకృత్యం అవుతున్నాయి. రాష్ట్రంలో కుక్కల దాడుల్లో మనుషులు చనిపోవడం అనేది ఒక సాధారణ అంశంగా ప్రభుత్వం భావిస్తుండటం దుర్మార్గం. కుక్క కాటు కేసులు నమోదైన మొదట్లోనే తగిన చర్యలు తీసుకొని ఉంటే గడిచిన ఎనిమిది నెలల కాలంలో 343 కుక్కకాటు సంఘటనలు జరిగి ఉండేవి కావు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవారు కాదు. రాష్ట్రంలో 3,79,156 వీధి కుక్కలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైకోర్టుకు తెలిపింది. కానీ వీటి సంఖ్య ఇంతకు రెట్టింపు ఉంటుంది అని ప్రజలు భావిస్తున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు నిలిపివేయడం వల్ల పారిశుధ్య నిర్వహణ పడకేసింది. చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రాంతాల్లో వీధికుక్కల బెడద మరింత ఎక్కువైంది.మున్సిపల్ టౌన్లలో పురపాలక శాఖ వైఫల్యం వల్ల వీధి కుక్కల నియంత్రణ లేకుండా పోయింది. అంతే కాక సరైన నిధుల కేటాయింపు లేక కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేసే వ్యవస్థ కూడా అసలు సరిగా పనిచేయడం లేదు. దీనివల్ల వీధి కుక్కల సంతానం విపరీతంగా పెరిగిపోయింది.ఇప్పటికే పలుమార్లు హైకోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర వదలడం లేదు.ప్రభుత్వం వెంటనే కుక్కకాటు దాడులు అరికట్టే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు జరిగిన కుక్కకాటు సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. (343 కుక్కకాటు ఘటనల వివరాలను అందిస్తున్నాం) ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి నష్టపరిహారం చెల్లించాలి.ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా కుక్కకాటు బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూడాలి, యాంటీ రేబీస్ మందులు అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. దీంతోపాటు వీధి కుక్కల నియంత్రణ కోసం సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి. క్రమం తప్పకుండా మానిటర్ చేస్తూ సంఖ్య పెరగకుండా చూసుకోవాలి అన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ జైలుకెళ్లడం పక్కా: కేంద్ర మంత్రి బండి సంజయ్



మన సాక్షి గొంతుక డెస్క్

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

శనివారం హైద్రాబాద్ బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇతర పార్టీలను చీల్చి ప్రయోజనం పొందా లనే ఉద్దేశ్యం తమకు లేదని ఆయన చెప్పారు. కవితకు బెయిల్ విషయం బీజేపీకి ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. బీఆర్ ఎస్ సర్కార్ అధికారంలో ఉన్న సమయంలో తనతో పాటు అనేక మంది బీజేపీ కార్యకర్తలను హింసించా రన్నారు.

## 2024 కూకట్ పల్లి 121 డివిజన్ బిజెపి కార్యవర్గ సమావేశం విజయవంతం.

**మన సాక్షి గొంతుక/కూకట్పల్లి/ప్రతినిది/విరల్..**



2024 ఆగస్టు 9వ తేదీన కుకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు అధ్యక్షతన కుకట్ పల్లి 121 డివిజన్ బిజెపి కార్యవర్గ సమావేశం విజయవంతంగా నిర్వహించుకున్నారు, ముందుగా పార్టీ ఆఫీస్ పైన జెండా ఆవిష్కరణ కార్యక్రమం తదనంతరం జ్యోతి ప్రజ్వలన, వందేమాతరం గీతాలపన, సంతాప తీర్మానం, ప్రజా సమస్యలపై రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజా సమస్యల కృషికై పనిచేయాలని, భవిష్యత్తు కార్యచరణ ప్రకటించుకోవడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు న్యాయబద్ధంగా అర్హులైనటువంటి అందరికీ చేరాలని, పార్టీ యొక్క పటిష్టతకు అందరం సమిష్టిగా కృషి చేయాలని ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణ పల్లి సూర్యరావు, వద్దేపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర యువమోర్చా నాయకులు నాయినేని పవన్ కుమార్, మేడ్చల్ జిల్లా కో- కన్వీనర్ యంజాల పద్మయ్య, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్ర ఓబిసి లీగల్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, మెదక్ అసెంబ్లీ ప్రబారి ధర్మ రావు, బిజెపి సీనియర్ నాయకులు నాయినేని పద్మారావు, డివిజన్ పదాధికారులు, యువ మోర్చా, మహిళా మోర్చా, ఓబీసీ మోర్చా ఎస్సీ మోర్చా,మైనారిటీ మోర్చా నాయకులు కార్యకర్తలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవ కార్యక్రమం

**మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి కాప్రా**







రామాంతపూర్ డివిజన్ సత్యానగర్ కాలనీ లో ఈ రొజు గౌరవ ఎమ్మేల్యే బండారి లక్ష్మా రెడ్డి దత్తత్రేయ ,సాయిబాబా ,ఓంకారేశ్వర ,గణపతి ,నాగదేవత విగ్రహ ప్రతిష్ట మహొత్సవ ఆహ్వాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజలలో పాల్గోన్నారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు ,సురం శంకర్ ,జహంగీర్ ,బోసాని పవన్,మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,జాన్ ,అనంద్ ,టోనీ, అలయ కమిట్టి సభ్యులు జయలక్ష్మి, ఫౌండర్ ,విశ్వానాందాం ప్రెసిడెంట్ ,నరసింహా సెక్రటరి ,చందు జాయింట్ సెక్రటరి ,బాలకృష్ణ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గోన్నారు

## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖలో

**ఉద్యోగం సాధించిన్న కె.శ్రీహర్షను శాలువా తో సత్కరించిన బడంగ్ పేట్ మున్సిపల్ మేయర్ పారిజాత నరసింహ రెడ్డి స్థానిక మున్సిపల్ కార్పొరేటర్ 28వ డివిజన్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్**



**మన సాక్షి గొంతుక /ఆగస్టు 09(తెలంగాణ బ్యూరో**

బడంగ్ పేట్ లోని స్థానిక వసంత్ విహార్ ఫేస్1 కాలనీకి చెందిన కె.శ్రీహర్ష 02 ఆగష్టు 2024 వెలువడిన ఎఈఈ(అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్) ఫలితాల్లో పబ్లిక్ హెల్త్ (మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్) శాఖ లో ఉద్యోగం సాధించడం తో బడంగ్ పేట్ మున్సిపల్ మేయర్ పారిజాత నరసింహ రెడ్డి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ స్థానిక మున్సిపల్ కార్పొరేటర్ 28వ డివిజన్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, శాలువా తో సత్కరించించారు ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కిష్టారెడ్డి, నరేష్,వై. భీమ్ రెడ్డి,అమడాపురం రాజు గౌడ్,పోచయ్య, రాఘవేంద్ర గౌడ్, శ్రీనివాస్, ఎస్ .శ్రీనివాస్ రెడ్డి, మణి ,మదన్ మోహన్,సాయి రాం, శ్రీనివాస్ రెడ్డి,కొండల్ రెడ్డి , పర్వతాలు ,రవి, తిరుమలయ్య, వెంకటేష్,చారి, వేణుగోపాల్ గౌడ్, తిరుపతయ్య , హేమ్లా నాయక్, శేఖర్, రాంరెడ్డి , రోహిత్ , సాయి కృష్ణ తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## కుక్కల బెడద పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**సీనియర్ న్యాయవాది కోలకాని భూమయ్య**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/కరీంనగర్:**



రాష్ట్ర వ్యాప్తంగా వీదీ కుక్కల బెడద తీవ్రంగా ఉన్నదని వాటి పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీనియర్ న్యాయవాది కోలకాని భూమయ్య మనవి చెశారు.వారు మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు వీధి కుక్కల బెడద ఎక్కువ అయింది.గ్రామీణ ప్రాంతాలే కాదు పట్టణాల్లో కూడా ఈ కుక్కల సమస్య చాలా బాధాకరంగా ఉంది.ప్రతి రోజు చిన్న పిల్లల నుంచి పెద్దలు,వృద్ధులు అందరు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం ఈ సమస్య వాడ వాడన,ఊరు ఊరున ఉన్నది.కనుక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నిత్యం కుక్కల దాడులు జరుగుతున్నాయి.కుక్కల దాడుల వల్ల చిన్న పిల్లలు,స్త్రీలు పెద్దలు,వృద్ధాప్యుల వరకు అందరు కొన్నిచోట్ల మృత్యువాత కూడ పడుతున్నారు.రాష్ట్రంలో వీధికుక్కల దాడులు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు.శుక్రవారం వరంగల్లో పసికందును కుక్కలు పీక్కుతిన్నాయి.నార్సింగిలోదివ్యాంగ చిన్నారిపై దాడి చేశాయి.ఇబ్రహీంపట్నంలోనాలుగేళ్ల చిన్నారిని చంపేశాయి.8 నెలల్లో 343 కుక్కకాటు ఘటనలు జరిగాయి.ప్రభుత్వాన్ని హైకోర్టుహెచ్చరించినా ప్రభుత్వం ఆ స్థాయిలో పని చేయక పోవడం ప్రభుత్వ అసమర్థ పాలనకు అద్దం పడుతోందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వీధి కుక్కల నియంత్రణ పై ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం ఉందని సీనియర్ న్యాయవాది కోలకాని భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# వాట్సాప్ వేదికగా సైబర్ మోసం

**సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి 11 లక్షలు పోగొట్టుకున్న జనగామ వాసి....**

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ:**



కాలానుగుణంగా మారుతున్న డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు కూడా అంతకంతకూ పెరుగుతున్నాయి.వాట్సాప్ వేదికగా చేసుకుని నేరగాళ్లు లక్షలు కాజేస్తున్నారు.ప్రభుత్వం రైతు ఋణమాఫీ అమలు చేస్తున్న సందర్భంగా ఇదే అదునుగా భావించి బ్యాంక్ ఏపీకే యాప్ ల పేరుతో సైబర్ నేరగాళ్లు వాట్సాప్ లో బ్యాంక్ ల,క్రెడిట్ కార్డుల పేరుతో వాట్సాప్ ను హ్యాక్ చేస్తూ డబ్బులు కొల్లగొడుతున్నారు.ఇలాంటి సంఘటనే శుక్రవారం జనగామ జిల్లాలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్ళితే జనగామ పట్టణానికి చెందిన ఆర్టీసీ డిపో కండక్టర్ పోలోజురామేశ్వర్ చారి కి యూనియన్ బ్యాంక్ పేరుతో ఏపీకేఅప్లికేషను పంపి ఈ మోసానికి ఒడిగట్టారు.అయితే యాప్ డౌన్లోడ్ చేసుకున్న క్షణాల్లోనే,అతని సిమ్‌కార్డ్ను హ్యాక్ చేసి విడతలవారీగా అకౌంట్ నుంచిఅమౌంట్ని దోచేసినట్లు బాధితుడు తెలిపారు.1930 సైబర్ క్రైమ్ లో కంప్లైంట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.వాట్సాప్ లో అనుమానిత యాప్ లు,తెలియని కాంటాక్ట్ నుండి వచ్చిన మెసేజ్ లింక్ లు ఓపెన్ చేయొద్దని పోలీసులు తెలిపారు.హ్యాక్ అయినట్లు సందేహం ఉండి,ఇబ్బందులు, అనుమానాలు తలెత్తితే వెంటనే సైబర్ క్రైమ్ నెంబర్ 1930 కి ఫోన్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు.

# తిప్పారపు రాజ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా అల్పాహారం అందజేత

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



పట్టణానికి చెందిన తిప్పారపు రాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ స్థానిక రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాథలకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం అందించి ఒక పూట ఆకలి తీర్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న రాజకుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములై భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెండ్లి రోజు వేడుకల సందర్భంగా అనాథలకు అన్నదానం,వస్త్ర దానం చేయాలని ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రతి ఒక్కరు యువత సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు మద్దెల కార్తిక్,లఖన్ సింగ్,యం.డి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**స్వయం శక్తితో యువత ఎదగాలి**
**నర్సింగ్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన డబ్ల్యూఐ డబ్ల్యూప దీప్తి**



**మన సాక్షి గొంతుక/షాద్ నగర్ ప్రతి నిధి:-**

నర్సు శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని యువత స్వయం శక్తితో ఎదగాలని డబ్ల్యూఐ డబ్ల్యూఏ దీప్తి అన్నారు. షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ప్రతం ఎడ్యుకేషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .... నర్సింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకొని యువత ఆయా రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు. నర్సింగ్ శిక్షణ కేంద్రాలకు అనుభవజ్ఞులు ఉపాధ్యాయుల చేత శిక్షణ అందిస్తున్నారని అలాంటి సేవలను ప్రతి ఒక్క విద్యార్థి సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. నర్సింగ్ శిక్షణ పూర్తి చేయడం ద్వారా, మీకు ఎక్కువ ఉపాధి అవకాశాలు, మరియు మంచి వేతనం పొందే అవకాశాలు ఉంటాయని తెలిపారు. శిక్షణ పొందిన తర్వాత, మీరు సమాజంలో ఆరోగ్య సంరక్షణలో సేవలందించడానికి ఒక బాధ్యతాయుతమైన స్థానంలో ఉంటారని పలు సూచనలు చేశారు.శిక్షణ ద్వారా మీ వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో గొప్ప అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కేంద్రాల ద్వారా పొందే శిక్షణతో మీరు నర్సింగ్ రంగంలో విజయవంతంగా ముందుకు సాగవచ్చని ఈ సందర్భంగా సంబోధించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ కేర్ హెడ్ సృజన, రేజినల్ కోఆర్డినేటర్ ఎడ్యుకేషనల్ కుర్బానీ, సౌజన్య , మాధవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా హసరా

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ**



**రాజేంద్ర నగర్ /ఆగస్టు 10/మన సాక్షి గొంతుక**

ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా చేయూత ఇస్తుందని,యువ నాయకులు తోకల మురళీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,8వ వార్డు కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి, వారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందని ఉన్నారు.అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న, మల్కాజ్గిరి రవి తేజ 60,000రూపాయలువారికీ ముఖ్యమం త్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును శనివారం యువ నాయకులు తోకల మురళీకృష్ణ, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, కౌన్సిలర్ విజయలక్ష్మి కి యువ నాయకులు తోకల. మురళి కృష్ణ వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ ప్రక్రియను అడ్డుకుంది అగ్రకులాల వాళ్లే.

**ఇప్పటికైనా బీసీలందరూ మేల్కొవాలి.**
**బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ పిలుపు.**
**ఘనంగా పి.శివశంకర్ జయంతి వేడుకలు.**



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

ఉమ్మడి జిల్లా:బీసీలకు రిజర్వేషన్లు అందించడంలో ఆయన చేసిన కృషి అమోఘమని,నేడు అనుభవిస్తున్న ఫలాలు అందించిన గొప్ప మహనీయుడు పి .శివ శంకర్ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు.బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో పి. శివశంకర్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.ఈ జయంతి వేడుకలలో జిల్లాలోని కుల సంఘ ప్రతినిధులతో కలిపి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ,,, స్వాతంత్రం వచ్చి 20 సంవత్సరాలు తర్వాత కానీ రిజర్వేషన్ ఫలాలు అందకుండా నీలం సంజీవరెడ్డి లాంటి కరుడుగట్టిన రెడ్డి వర్గాలు అందరూ కలిసి బీసీల రిజర్వేషన్ ప్రక్రియను అందనీయకుండా కుట్రలు పన్నడం వల్ల ఎన్నో అవకాశాలు కోల్పోయి బీసీలు అధోగతి పాలయ్యారని గుర్తు చేశారు.ఇప్పుడున్న రేడ్లందరూ నీలం సంజీవరెడ్డి వారసులేనని,వారి పట్ల అప్రమత్తతగా ఉండి,ఇప్పటికైనా బీసీలందరూ మేల్కొని అధికారాన్ని చేజిక్కించుకోవాలని సూచించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ స్థానాలు తప్ప మిగతా అన్నింటిలో బీసీలు పోటీలో నిలబడి గెలిచినప్పుడే శివశంకర్ కి ఘనమైన నివాళి అర్పించిన వారమౌతామని బీసీ సమాజ్ భావిస్తుందని శ్రీనివాస్ సాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహేందర్ జాంద్ర సంఘం,ప్రేమ్ సాగర్ సగర సంఘం,బుగ్గన్న కుమ్మరి సంఘం,సారంగి లక్ష్మీకాంత్ పద్మశాలి సంఘం,దుర్గేశ్ రజక సంఘం,గంజి ఆంజనేయులు-ముదిరాజ్ సంఘం అశన్న ముదిరాజ్ బీసీ జర్నలిస్టు సంఘం సీనియర్ న్యాయవాది మద్దూరి కృష్ణ,బీసీ సమాజ్ ఉద్యోగ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్,బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం,బీసీ సమాజ్ మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్ పి.కేశవులు,జాంద్ర సంఘం నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు...

## శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**స్వయం శక్తితో యువత ఎదగాలి**
**నర్సింగ్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన డబ్ల్యూఐ డబ్ల్యూప దీప్తి**



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

నర్సు ఉచిత శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని యువత స్వయం శక్తితో ఎదగాలని డబ్ల్యూఐ డబ్ల్యూఏ దీప్తి అన్నారు. షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ప్రతం ఎడ్యుకేషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .... నర్సింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకొని యువత ఆయా రంగాలలో ఎదగాలని ఆకాంక్షించారు. నర్సింగ్ శిక్షణ కేంద్రాలకు అనుభవజ్ఞులు ఉపాధ్యాయుల చేత శిక్షణ అందిస్తున్నారని అలాంటి సేవలను ప్రతి ఒక్క విద్యార్థి సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. నర్సింగ్ శిక్షణ పూర్తి చేయడం ద్వారా, మీకు ఎక్కువ ఉపాధి అవకాశాలు, మరియు మంచి వేతనం పొందే అవకాశాలు ఉంటాయని తెలిపారు. శిక్షణ పొందిన తర్వాత, మీరు సమాజంలో ఆరోగ్య సంరక్షణలో సేవలందించడానికి ఒక బాధ్యతాయుతమైన స్థానంలో ఉంటారని పలు సూచనలు చేశారు.శిక్షణ ద్వారా మీ వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో గొప్ప అభివృద్ధి సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కేంద్రాల ద్వారా పొందే శిక్షణతో మీరు నర్సింగ్ రంగంలో విజయవంతంగా ముందుకు సాగవచ్చని ఈ సందర్భంగా సంబోధించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ కేర్ హెడ్ సృజన, రేజినల్ కోఆర్డినేటర్ ఎడ్యుకేషనల్ కుర్బానీ, సౌజన్య , మాధవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేసి... ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడుదాం...

**యువసత్తా లక్ష్మణ్ కుమార్ పిలుపు.**



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

షాద్ నగర్:హైదరాబాద్ కు చేందిన రాజు అనే యువకుడికి కాళు సర్జరీ కోసం సిద్దిపేట ఆర్, వి, మ్ ట్రస్ట్ హాస్పిటల్ లో జాయిన్ కాగా ఆయనకు ఏ నెగిటివ్ బ్లడ్ అవసరం కాగా, అతి తక్కువ మందిలో దొరికే బ్లడ్ ఇది, ఏక్కడ దొరకక పోవడం తో షాద్నగర్ కు చేందిన ఫోటో గ్రాఫర్ మహేందర్ యువసత్తా లక్ష్మణ్ కుమార్ ను సంప్రదించగ స్పందించిన ఆయన, కొందుర్గు మండలం కు చేందిన అరేకటిక సమాజానికి చేందిన నాగేష్ ను తీసుకుని సిద్దిపేట లోని ఆర్, వి, మ్ హాస్పిటల్ లో రక్త దానం చేయించడం జరిగింది.ఆపరేషన్ విజయవంతం కాగా,కుటుంబ సభ్యులు ఏంత అర్జన్ట్ గా పని ఉన్న, మాకోసం ఇంత దూరం వచ్చి రక్తదానం చేసిన నాగేష్ ను,సహకరించిన యువ సత్తా లక్ష్మణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.రక్తదాతను కొందుర్గు తాజా వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,శేఖర్ గౌడ్ ప్రత్యేకంగ అభినందించారు,,, రక్తధానం మానవత్వం తో చే సే మంచి కార్యక్రమం అని, తల్లి జన్మనిస్తే.. రక్త దాత పునర్జన్మ ను ఇస్తాడని ఈ స్పందర్బంగా యువసత్తా లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

# కమ్యూనిస్టులు ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధమవ్వాలి

**సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సయ్యద్ అజీజ్ భాష**



**మన సాక్షి గొంతుక,/ రంగారెడ్డి జిల్లా బ్యూరో**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ సయ్యద్ అజిత్ పాషా పిలుపునిచ్చారుసిపిఐ రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణంలోని ఓ కు హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారితో కలిసి హాజరయ్యారుజిల్లా కార్యవర్గ సభ్యుడు పామిడి శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు అజయ్ పాషాలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయని కార్పొరేట్లకు పెద్దపీట వేసి నిరుపేదలను నట్టేట్ల ముంచుకున్నాడని వారు విమర్శించారుదేశంలో దోపిడి అవినీతి పెట్రేగిపోతున్నదని పేదలను దోచి గద్దలకు పెడుతున్న నరేంద్ర మోడీ విధానాలను ప్రజా పోరాటాల ద్వారా తిప్పి కొట్టకపోతే దేశ భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటుందని వారు అన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పానుగంటి పర్వతాలు పుస్తకాల నర్సింగ్ రావు ఎం యాదిరెడ్డి పై మీద కావలి నరసింహా ఓ యాదయ్య కే రామస్వామి టి రామకృష్ణ పబ్బతి లక్ష్మణ్ ప్రభు లింగం ఎం శ్రీను బుద్ధుల జంగయ్య బాతరాజు నరసింహ ఆర్ యాదగిరి నీలమ్మ శంషాబాద్ మండల కార్యదర్శి నరగిరి వనంపల్లి జైపాల్ రెడ్డి దత్తు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సరస్వతీ పుత్రునికి సాయం అందించిన కోడూరుశివకుమార్ గౌడ్.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనికొన్నే గ్రామంలో మల్గా కుమార్ శ్రీవాణి దంపతుల కుమారుడు మల్లవరుణ్ పదవ తరగతిలో మండల టాపర్ గా ఉన్న అతనికి బాసర ఐఐటీలో సీటు వచ్చింది,కానీ సరస్వతీ కనికరించిన లక్ష్మీ కనికరించలేదు అన్నట్లుగా ఉంది అతని పరిస్థితి రెక్కాడితే గాని డొక్కాడని వారి తల్లిదండ్రుల పరిస్థితిని చూసి అతని చదువులకయ్యే ఖర్చుకు తన వంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన సామాజిక సేవకర్త కోడూరు శివకుమార్ గౌడ్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు ,వడ్ల నరసయ్య,పట్టంశెట్టి భద్రయ్య , ఎండి ఇమ్రాన్ ,పిట్టల బాలరాజు, పసుల రమేష్, దాసరపు కరుణాకర్ ,మల్ల నాగయ్య, మల్ల సతీష్, పసుల కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు భవిష్యత్తులో సమాజ సేవ చేసే స్థాయికి ఎదగాలి

**నూతన ఎస్సై కి సత్కారం చేసిన పద్మశాలి సంఘం నేతలు**

**మన సాక్షి గొంతుక న్యూస్/చిల్పూర్:**




పద్మశాలీలు భవిష్యత్తులో సమాజ సేవ చేసే స్థాయికి ఎదిగి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత,స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ జాతీయ ఐక్యవేదిక ఇన్చార్జి గజ్జల దామోదర్ నేత పిలుపునిచ్చారు.శనివారం చిల్పూర్ మండల పోలీస్ స్టేషన్లో నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నవీన్ కుమార్ ను పద్మశాలి సంఘం నేతలు శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదిగి పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ పద్మశాలి ఆర్థికంగా రాజకీయ రాజకీయంగా ఎదగాలని వారు కోరారు.పద్మశాలి సామాజిక వర్గంలో పుట్టి కష్టపడి ఉన్నత చదువు చదివి సబ్ ఇన్స్పెక్టర్ గా ఎదిగిన నవీన్ కుమార్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల జాతీయ ఐక్యవేదిక అధ్యక్షులు బండ రాజ్ కుమార్ నేత,తుడి శ్రీధర్ నేత,యూత్ నియోజకవర్గ ఇన్చార్జి పేరాల నాగభూషణం నేత తదితరులు పాల్గొన్నారు.

**జనగామ నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన దామోదర్ రెడ్డి ని కురుమ సంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి,శాలువాతో ఘనంగా సన్మనించారు.కురుమ సంఘం జనగామ జిల్లా కార్యదర్శి జాయ మల్లేష్,ఉపాధ్యక్షులు లీగల్ అడ్వకేట్ ఆలేటి సిద్ధిరాములు,బోరెల్లి సిద్దులు,బాల్దే శ్రీశైలం,దేవర సత్తయ్య,నోముల రాజు,పిక్క బీరప్ప ,భూష పర్వతాలు,గవ్వల సతీష్,బాల్దే కిరణ్,మద్దూర్ రాజు,ప్రసాద్,నోముల హరీష్ తదితరులు పాల్గొన్నారు.**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



# జర్నలిస్ట్ యోగి అంతిమయాత్రలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య దంపతులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జర్నలిస్ట్ యోగి తన కూతురు ఆధ్య మృతి చెందగా విషయం తెలుసుకున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జనగామలోని వారి నివాసానికి చేరుకిని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.అనంతరం జర్నలిస్ట్ యోగి అంతిమ యాత్రలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య,డా.నజీర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. తాను ఎంచుకున్న జర్నలిజం మార్గంలో అవిశ్రాంతంగా కృషి చేశారని,యోగి జీవితం ఇలా అర్ధాంతరంగా ముగియడం బాధాకరమన్నారు.



# మిర్చి బండి వద్ద గరిట పట్టిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**స్వశక్తితో వ్యాపారం చేస్తూ మరో నలుగురికి ఉపాధి కల్పించిన తాడూరి శ్రీనివాస్ ను అభినందించిన ఎమ్మెల్యే కడియం**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/హన్మకొండ:**

హనుమకొండ ఎక్సైజ్ కాలనీలో రోడ్ సైడ్ బండి వద్ద మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి గారెలు తిన్నారు.నియోజకవర్గ పలు కార్యక్రమాలు ముగించుకుని తిరుగు ప్రయాణంలో రోడ్డు పక్కనే ఉన్న మిర్చి బండి వద్ద ఆగి గరిట పట్టి మిర్చి గారెలను కాలుస్తూ వ్యాపారులతో ముచ్చటించారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్వశక్తితో వ్యాపారం చేస్తూ మరో నలుగురికి ఉపాధి కల్పించిన తాడూరి శ్రీనివాస్ ను అభినందించారు.ఇలా వ్యాపారం చేస్తూనే శ్రీనివాస్ కుమారులను అమెరికాలో ఉన్నత చదువులు చదివించడం అభినందనీయమన్నారు.ఉద్యోగాలు రాలేదని నిరుత్సాహానికి గురవుతున్న యువత వారు ఎంచుకున్న మార్గాల్లో కష్టపడి పనిచేస్తే ఎంతటి విజయాన్ని అయినా సాధించవచ్చని ఈ సందర్భంగా సూచించారు.స్వశక్తితో బతకాలని పట్టుదలతో జీవనాన్ని కొనసాగిస్తూ మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.స్వయంగా ఎమ్మెల్యే గారే వచ్చి తమ యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం పట్ల అక్కడి వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు.

# మానవత దృక్పథంతో ఆర్థిక సహాయం

## అందించిన జంగిటి విద్యనాథ్, గ్రామ శాఖ నాయకులు

**మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం ,తమ్మడపల్లి గ్రామంలో మాక్కాల రాజయ్య భార్య కనకవ్వ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకు లతో కలిసి పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ వారి కుటుంబానికి, పంపించిన 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. అంతేకాకుండా తమ్మడపల్లి గ్రామ శాఖ తరపున 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ,మరియు లింగారెడ్డి,యూత్ అధ్యక్షులు చందు,మహిళా అధ్యక్షురాలు సువర్ణ,సానిక రాజు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగినది